# కొమరయ్య కొరడా

సిరికాకుళం బంగరుబయలుగా ఉంటూన్న అలనాడు, పొట్టిసీమను పరగణా చేసి, కోట కట్టించి అష్టభుజాలుగా పేటలు కట్టించి, వేణ్ణానది గట్టు కట్టుదిట్టము కాంగా కన్నెనిచంత పేర తోటలు నాటించి, — ప్రజలు తనకు తోడుగా ప్రజలకు తాను నీడగా, ఏలికగా, ఎకిమీడుగా, ఆదరించే తండ్రిగా, కొలుచుకునే దైవంగా, సుఖపడుతూ సుఖపెడుతూ, కరువు కాటకం పొలిమేరల దరికి రాకుండా తరిమికొడుతూ, మూడు పూవులను ఆరుకాయలు కాయించిన కవిరాజా యిలవానికి పదునాలు తరాలుగా, ఆకలిమి, అల్లంతబలిమి, యిసుమిక్కిలిగా పెంపొందంగా—

అలనాడు, అటు విదుతరములవారికి, పేరు తెచ్చిన మహమంచిరాజా, కోనలో తోలి కాడి పూత వినంగనే మేలుకొని 'వంశ వన్నెపులుగురాతి! వంచు కొండమునవంకా పావనా! పానాలేయి!— పావనా!'— అని ఎలుగు ఎత్తి పిలవడం కొమరయ్యకు పొద్దురికలు విన్నపాలు పలికినవాడై, నీమాలు తీర్చుకొని, రవ పెల్లకట్టి, బురుసాపని రుమాలు ముంగులుంగా తలకుచుట్టి, పట్టుధట్టీలో పైడిగొరల కై జారమరించుకొని, పిడికిట్లు సింహతలాటరాయము ఈ చేతఆ చేత, పులిపడి వాడి మొనల బరిసె లందుకుని, —


కారణ్యముగా ఉన్న కోనలోనికి, కొమరయ్యను కొదమ సుడిగొందుకు కదలి పోగా—

పడల మర్రిక్రింద నడిచే వేళకు, కొమ్మమీదనున్న కొండముచ్చు కిచకిచమని వెక్కిరించగా, మరో కొమ్మ వారను పల్లటీలు కొడుతూ ధూర్తపిల్లి గుర్రుమనగా, గిజిగాడి గూడు పట్టు పెరిగిపోయి, పేరాలగా, పెడికంటి పలుకగా, కోకిల కొక్కొగోల పెట్టగా—

ఇదేమా అని, ఎడమ కన్ను దరివంత అదరిపడి కొమరయ్యను ముమ్మారు తలచుకుని అడుగు తీసి అడుగు వేసి వేయంగనే—

చివర తీరు ముంగాలికి చుట్టుకోగా తెగ తెంపి—చీకటిమాను తోతగా ముల్లుపుతిరిగి, దాపటి తాటాకులతో కొలికడిగి కన్ను తుడిచి, వెలవలి గంగధారను ఒకవరి పుక్కిట పట్టి—





జనుప చేలందాటి, పెసల అడివిదాటి, అరుగో — పారువా పక్క నాటు మారాన, పొంయులు పొద్దగా పొదుగుల విద్పగా, రాలినపూవు పొదిరొచ్చిన లేత పచ్చటి పసిమిగా ఎర్రాటి కెంపుగా మారెత్తు కంబళిపరచినట్లు - పట్టుకట్టంగా - అకడ కస్తురిపట్లు పెరుగుబిరబోసి, పొలపొల్లగ ఊగాడుతూ పెకొట్టుతూండగా, చిక్కటి, ముదురుపచ్చ గొడుగుపట్టినట్లున్న సన్న మామిడి నీడను. బలిబల్లి పడగల బాల బాగుల పారాడుతూండగా, తనకుల సాయకులు నీమంతప్పక కొలుచుకుంటూన్న వేల, తనకంటికి కప్పురరేకు. కొమరయ్యకు కనుకకోగా—

కొమరయ్యా—కిరణన్న వాక్కు వెంబడే కొండలు దద్దరిలే హుంకారం కోనంతటా కలయజాట్టి మోగగా, లేడి కిమల్లే ఎగిరి, సింగపుముఖు దుమికినాడు మనమంచి రాజా.

అయ్యపాదాలవరిని, ముమ్మెనవాలుపు బరాబరులుగా, పోకరలి కొలుచుకుంట ఉన్న వయసొచ్చిన పడుచూ, సరపనున్న వసరైన చిన్నవాడూ, విరసి—విరసి ఆ పొబ్బరింతకు ఉలికిపడి, - అదుముకుడు విని వినంగనే అయ్యపాదాలమీద తామర రేకులుగా ఉంచినచూపులు పెంగుమనంగా—

తన తోడబుట్టినదాని కొల్లపసుపూ పారాణిచూసి - కంటికాటుక రేకచూసి, కల్యాణతిలకం చూసి, చెదరని ఆచూపుమాని పెదవిని చిరునవ్వు చూసి, మహమంచిరాజా - కొండమల్లారా! - అని దద్దరిల్లి, బరిసెలు తిప్పి, కుడిఎడమ పేలనుదిగని, బరిసె కొమ్ము ఊతంగా అనుకుని, పూలబోపాటు తప్పకున్న విప్పులు చెరిగే కులను పెప్పతో చిక్కబట్టి—

ఏతమ్మ విదుదరాలా! నీవు, మాగూట పెరిగిన చిలకవేనా? మాతల్లి కడుపు చలువవేనా?

దైవాని కొక్కడికే తరుమంచిన గండర గండడు, మన్నుకన్నవాడు గారాబం చేసిన కన్నెకోమలివేనా?

నాతోడబుట్టిన మాదలదేవివేనా? — అనంగా, -

—ఆ చిన్నదాని వాలుగన్ను చిలిచేసిన కెరాకె తామరాక తకుక్కమనంగా, తిగవు కొదని, తలవంచి పెదవి మునిపంటను అదిమి అన్నకు మాజాన ప్రొక్కి, పొసెనున్న తాళి మునిగోట లాపాడుతూ, తనలో తాను ఏమనుకున్నదీ.—

కొమరయ్యా! కోనకేలు పొందగాడు నా నుదుటి కుంకుమ చూసి కోపగించుకున్నాడు; నన్నుచలువున్న బిడ్డ, మా తల్లి కడుపున నాకన్న ముందు పుట్టినబిడ్డ, దండించే దర్శాన పలుకుతున్నాడు;

# మల్లాది రామకృష్ణశాస్త్రి

మా కులానికి మాణిక్యం, తాళాకతేనా, — మయుకన్నవాడు, మిముకన్నవారి అడుగులకు మడుగులొత్తుతూ, గోపురము …సిన, భవనానికి అంతటికీ యింక మణిదీపిక …క్కడేనా—! అయ్యా, — మా అన్న మరచెనా, నన్ను మరచెనా — నీ చన్ను, యింతమాట విలవుట్టెనయ్యా!

మా తండ్రి శివలెంకబోయు, ఫలవృక్షాలు పెంచెనే కాని, పగలు పెంచలేదే — తాను, లోకానికి పెట్టని కోటగా ఉంటినని గురుతుగా కోట కట్టించెగాని, నన్ను మించిన వీరుడు లేదన్న బిరుదుకు కాదే!

పులికి పురుడుపోసి, కూనలకు అంటు మిడితోట ఆటపట్టుచేసినపోదు — జాతిగల …గులు గట్టునూ పుటనూ పట్టిపోసేల…ని. చందనవనం నిర్మించిన పోదు — మా తండ్రి పెంపకాన, పులులు గంగిగోవులైనాయి, కాని పుత్రుడే తీరాయె నేనయ్యా! —

నిలువ నీడకలదని మన పేమకు, యీ వీరుడు తరలివచ్చినాడు — మా అన్న ఆదరించినాడా? నిలువీడలో తనకన్న ఘనుడాయెనని, అతని రాపిరి తనకు తలవంపులై, అతని మగటిమి, తన పదవికి చేటౌనని. పరువుమాలి పట్టి చెరనుంచెనే! యీ దేవిరాజ వంశోద్ధారకుడు.

చెరనుంచినా, పోను కాదలేదని ఎందుంత ఆక్కసు? నిడ నిప్పుద్వరమైనా, …పోడని వాడని ఎందుకంతపగ — మాసీమలో …గా, చిట్టెలుకనైన …టి పరకోన వేయదే, థిక్ — మా అన్న మనిషిజన్మ ఏల ఎత్తెనయ్యా! —

ఈ వీరుడి తలదీయించు తలపు మా అన్న కలిగినది: ఆ పాపము, తన దో…డిదే కారాదని, లెంకలతో, గుసగుసలాడోయినాడు. మెడలు విరిచి, మేలుకేసేనని ఆశజూపి, బెదరించి, వారిని అకట్టినాడు: కాని, మాలెంకలు తల్లీ తోడూ కలిగినవారు, వాన్ని మరా న ని వా రు- నాకెన్ను వాపోయినారు: శివలెంక పోదు కులాన మసలము పుట్టెనమ్మాఅనిఅంగలార్చినారు: ఏలిన వానిమాటకు ఎదురాడలేము: అడిరునివారిమార్చలేము. చెట్టుకొకరముగా చెదరిపోయేము తల్లీ, మాకు సెలవిచ్చి పంపవమ్మా అని కంటతడిపెట్టినారు : యింత చేటుమా కులానికి మంగళమా అయ్యా! —

ఆ అన్నకు తోడబుట్టిన దాన్నై సేసేమి చేసితి నందువు అంబ పాదముల సన్నిధిని ఉన్న, మాతండ్రిని తలచుకొన్నాను. మహాదేవుని స్పటికహారంలో మణిపూసగా కుదురకొన్న దేవరాజుకు కై మోడ్పు లిచ్చినాను. అయ్యా నీ సేవ పదింబదిగ గుణించుకొంటూ ఆ వీరుని చేరబోయినాను. తల తడవి కావ చేసినాను. చేత చేయందుకొని ఈ కావుకు తోడి తెచ్చినాను. కొమరయ్యా, నీవు కొననంగా, ఆకులానికి కోడలినైనాను.

ఈ వీరుడి తలకాచి, మా అన్న తప్పు కాచినాను. యిది-తగవు కాదా అయ్యా!

అని విని, పాము కుబుసమల్లే మెరమెరగా గిజగిజ మనినాడు, మనుమంచిరాజు.

కొమరయ్యా-మాకూట పలుక నేర్చిన చిలుక మనసు మెలివేసి దబ్బరలాడుతున్నది! -అనగా-ఆ చిన్నది,

అయ్యచేతి ముమ్మొనవాలు, మొక్కబోయినదా - స్వామికి సత్తెము తప్పినా, సత్తుకత్తెప్పినా—కొను మెచ్చని మనువాపాతి, అన్నా, నాపురమున్న, పెండ్లి కుమారుని, బావా అని పలుకరించి, పగకన్ను. గప్పినా పరువుమాలిన వాడను కానని తెలియచెప్పలో శివలెంకపోదు కన్నవాడు, తెవిమాలినవాడు కాడని కొమరయ్యకు మనవిచేసుకో- చిట్టెడు పసుపూ, గోరంత కుంకుమా పెట్టి, తల్లిలా క్షేమంగా పోయిరావమ్మా, అని నన్ను, సాగనంపు, అని బ్రతిమాలింది:

మనుమంచిరాజు, నే యిప్పుడుగులు పెట్టు కథూడ్లి లే నాడు: అరితి, అందకుని, మని ప్రేల గిరుకుని పత్తుకా ఉించి తక్క ప్పర్క …లపాలుచేసినాను: కొమరయ్యా, మా కులాని కింక నేనొక్కడనే-అని రివ్వున ప్రొక్కి పెనుదిరిగగా-ఆ చిన్నది-అన్నా! మా కులానికి నీవొక్కడవే కారాదు. నీయిలు తామరతంపరకావలె— నీ లోగిలిలో కట్టిన ఉయ్యాలలో ఉంగా అన్న పసిపాప పేనవ తెరు కోడలు కావలె.


కల్ల! —

అన్నా! కాదు



# ★ కొమరయ్యకోన ★

కళ్యాణ సన్నిధిలో కోరిన కోరిక కల్ల కాదన్నా! నీ మనసు నేను మార్చ లేను. నీ అక్కడకు నేను తీర్చ లేను, నా కొమరుడు కొడలూ మనసార ఒక చిన్ని మగవాని కననీ — ఆ బాలపాపడు తాత అనని — అప్పుడే దీవిస్తూ హుంకరింపు






ఏమానో.

ఆ చినదాని పెదవిదాటని చిరునవ్వు, అన్న కంటపడలేదు. వెనుతిరిగిన వాడు, మను తిరుగలేదు. భావను పలుకరించలేదు.

మాదలా! కొమరయ్యకు నరబలి హితవు కాదని — తనుమాదక విడచినాను. నాకు కానివారు మావీములో — ఉండరాదు: అని అడుగు ముందుకు వేసినాడు. అందుకు ఆ చిన్నవాడు చిన్నబోయినాడు. ఆచిన్నది చిరునవ్వు రానలేదు తల్లి పసిపాపను లాలించిన తీరున మరీ మరీ ముద్దుగా ఏమన్నదని! అన్నా! నేను నిగూ మేలు కొనిన వేళకు — గూడుకూసింది. నీ నెత్తురు కళ్ళ జూసినాను! నీకు కానిదాన ననిపించు కున్నాను! కాని, అడుగుముందుకు వేయకు. ఆయనొక్క అడుగుపడితే,— కావలసినవారు కలకాలం దూరమయేరని, కులముస్వాములు చెప్పలేదా! — అన్నంతలో మన మంచి రాజు — ఆగి మొగసల్లె అటుతిరిగి తిరుగుతునే, బాకులందుకుని ఒక్కమ్మడిని విసిరినాడు! దూసుకువచ్చిన బాకులు ఆచిన్నది అలవోకగా ఒడిసిపట్టి అన్నా! ఇవి నీ అల్లునికి అరణమనుకు నేను:— అని సుతిమెత్తగా పలికి, ఆబాకులు, పరసనున్న వానికి అందించి—పిడికిళ్ళు అర విప్పింది. బాకులందుకొన్న, ఝుడితలో, అంచులు గీపాడగా, మాదల చేతులు, గీరల నెత్తురులు కమ్మి, నీరెండసోకిన కెందామరలై, చిరుగాలికి, రవంత కదలు తంగేడు సబురులై,—నులివేడి తేగురు ముద్దలవని: ఆ అరచేతులు పచ్చపట్టు మీద అద్ది—మాదల మననం చేసెనుగదా —

కొమరయ్య-ఆడితప్పనివాడు మాతండ్రి -అంతవాడి కొడుకు, అన్నమాట తప్పనివాడు మా అన్న — కాని, ఆవేశాన పలికిన పలుకు ఫలించరాదు, అన్నకు తోబుట్టువు మీది మక్కువ నేలపాలు కారాదు. నీకు నీసపట్టి, కొలుచుకునే లేమావి తీరున, మా అన్న మనసు, కలకాలం, చిగురువాడక, పూత రాలక, కసటుదనం మారి, తీయగా ఉండవలె. మా అన్న మాపులు, ఎత్తివచ్చిన నాడే వేడీ రగులుమాని రవపాళి పుమ్ముమున తడిసిన మల్లెలు కావలె — ఆకనులు మెల మెల్లన విప్పారి దల్లగా, చెల్లెలి నాదరించవలె— ఆయమ్మ, నాతో పుట్టినవాడు, నాకు దీవెన కావలె!—

—మామిడి చిగురు మెరమెరలాడింది: దూరాన కోయిల ఒక్క పలుకు పలికింది: కొమరయ్య పాదాలచెరువను పారాడు బాల నాగు, బుల్లిపడగ విప్పి తొలిసారి బుస కొట్టింది: కొమరయ్య మోమున, రవంతఎండ పొడకమ్మింది:

మాదల వంచిన తల ఎత్తి చూసింది: మన మంచిరాజు కనుచాటయినాడు—

ఎండ కన్నెరుగనిదానా, ఏలిన వాని గారాల చెల్లెలా — నమ్మినదానివై నావు!

అన్నకు కలకోలము దూరమైనావు: చింత లేదుకద! చిరునవ్వు నూనవుకద! —అని ఆ చిన్నవాడు, కెక్కిలి గువ్వగా, చిన్నది, కనులార కలకలలాడింది: యిద్దరూ కలిసి కదలినారు:

అక్కడ, కోటలో, మనుమంచిరాజు, చేయి చెక్కిటనుంచి, తెప్పవాలని ముగతిలో. మనసు ఎదురుతిరిగిన మైకంలో. కూలబడి ఉన్నాడు. మా తల్లీ నవ్వులేని కోటలో పట్టపగలే చీకటులు క్రమ్మెనే — అని పలవరించినాడు. ఎంతకొడికట్టినా వేకువ నాపకు రాలా! అని పలవరించినాడు: కొమరయ్యా నేను చేసిన పాపమేమి, నాకీ శాపమేమి- అని వాపోయినాడు:

కొమరయ్య కోనకు వెనువెనె పైన మైన ఎకిమాడు-కలనైన ఎన్నడూ, నడకలో నడవడిలో దుడుకుతనం సోకని మొనగాడు కొలువులు కనటుల, ఎవరో వెన్నంటి తరిమినటుల, హుటాహుటి కోటకు తిరిగివచ్చెనకేమో- పలుకరించిన సామంతులను కంటజూడడాయె. లెంకలు బరాబరులు చేయగా, గమనింపు లేదాయె కోనలో, ఏమి వింత పుట్టెనో అని, మనుమంచిని ఎత్తిపెంచిన కొలువు కాదు కదకోటి, కన్నీరు కుక్కుకున్నాడు. తానూ ఓయూ కూలబడినాడు.

మనుమంచిరాజు, కలో మెలకువలో తెగయని అయోమయంలో పడి ఉన్నాడు అదిగో కొమరయ్య కోన, గుతువులు తిరిగిన నిగారింపు మీరి ఉన్నది: ఆ నీడలో తన చెల్లెలు-అద్దాలలో, బాలపాపడు: వాడేనా, తన కాబోయే అల్లుడు- కాదు - ఎన్నటికీ కాదు: తన యిల్లాలు, గొల్లడాలు!—

ఉయ్యాలలో పసిపాప కవ్వుమన్నది- అదేనా - మాదలకు కోనలు! కారాదు: ఆ బాలుణ్ణి బ్రతుకనీయరాదు.

కోనలో నరసంచారం లేదు. తీవెల ఉయ్యాలలో బాలుడున్నాడు: తాను ఎత్తుకొనిపోయి, పులులు కాపురమున్న మాచిళ్ళలోకి విసిరి వేసినాడు: తన చెల్లెలిగర్భవాసము ఊడిచిపెట్టినాడు. తన కూతురు మాదల కోడలు కానక్కరలేదు.

ఉయ్యాలలో బాలుడేడీ - పులి కరచుకుపోయినదని - గగ్గోలు: కొంపల పెట్టు గున్నాం అంతలో శాంతి. తనకు కూతురూ లేదు. అల్లుడూ లేదు.

లేడా! - మరి వాడెవడు - పులి మీద కోనలో స్వారీచేసేవాడు మాదల నాతండ్రీ అని పలుకరించినవాడు - అమ్మా! మామా కూతురు, నాకు కనుపండువుగా, సిగలో జాజులు మల్లెలు తురుముకున్నదా లేదా - తిన్న తాను తెలియలేని అహంకారి. మీ అన్న కన్న కూతురు - ఆ అమాయకురాలు ఏమమ్మా - అని అడుగుతున్న వాడు-వాడా తన అల్లుడు - పూవులలో తానొక పూవుగా తీవెలలో తానొక తీవెగా, మలగిపోయిన





సరియైన సహవాసి

టాటావారి యు డి కొలోన్....స్త్రీ పురుషులు ఉభయులకూ పరిశుభ్రపరచుటలో దివ్యమైనది .... దాని మనోహ్లాదకరమైన చల్లదనము మిమ్ములను హాయిగానుంచును.

టాటావారి యు డి కొలోన్ సోప్ — దాని గుణమునకు తగిన పరిమళముగలది ....

దాని తాజాదనము చెడకుండా నిలవుండుటకై ప్రత్యేక బంగారు రేకు కాగితపు రేపర్‌లో ప్యాక్ చేయబడినది.

**ఇవి టాటా ఉత్పత్తులు-కనుక ఇవి మంచివని మీకు తెలియును**

# కొమరయ్యా కోన

ఆ చిన్నది—వాడు చేయందుకొనగ కనుల ప్ప గించికలకలలాడిన చిన్నది—తన కన్న కూతురా?—కాదు. కాదు: అనుసుపు నిలువ రాదు.

కైజారందుకొని, కత్తిదూసి. ముందుకు దుమికినాడు: చందన వనంలో నాగులు తెక్కలు వచ్చినట్లు దూసుకువచ్చి, వన గలతో కోటఃట్టి—కాపు కాచినవి: మాతండ్రి చేసిన మేలు తలచి తొలగిపొమ్మని చేయెత్తి మొక్కినాడు. నాగులు లేవు. యిక తెగ వేయవచ్చు. ఇంకొక్క దుముకు దుమికి నాడు: నేల యీనినట్లు పులులు వచ్చిపడి నవి. తన చేరివాలుకు జంకలేదు — తొను


## ఒక పిల్లి—చక్కని యువకుడు



అనగా అనగా ఒకప్పుడు...
ఒక ఊళ్లో ఒక పిల్లి ఉండేది. అది ఒక మంచి చక్కని యువకుణ్ణి మోహించింది. పిల్లి జంతువాయెను. యువకుడేమో మానవుడాయెను. ఎల్లా కుదురుతుంది? పాపం దాని అవస్థచూచి జాలిపడి ఒక దేవత ఆ పిల్లిని అందమైన పిల్లముగా మార్చివేసింది. ఆ అమ్మాయి చక్కదనానికి యువకుడు ముగ్ధుడై ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు.

పిల్లి మనిషిగా మారిన తరువాత అది తన వెనుకటి స్వభావం మానుకున్నదేమో చూద్దా మని, కుతూహలంపడి దేవత ఒక ఎలుకను ఆ అమ్మాయి ఎదుట వదిలిపెట్టింది. ఆ అమ్మాయి చటుక్కున ఎలుకను వేటాడి దాన్ని పట్టుకుంది. దేవతకు ఆగ్రహంగామై ఆ అమ్మాయిని తిరిగి మామూలు పిల్లినిగా మార్చింది.

దురదృష్టవంతుడైన ఆ యువకుడికి భార్య అంటే ప్రాణం. అందువల్ల ఎంతో దుఃఖపడ్డాడు. "అయ్యో! నేనే గనక ప్యారిస్ మిఠాయిల డబ్బా ఒకటి కొని తెచ్చి నా భార్యకు ఇచ్చిఉంటే, ఆమె ఎలుకను పట్టుకొనేది కాదు. మే మిద్దరం చిరకాలం హాయిగా కాపురం చేసేవాళ్లం!" అని వ్యసనపడ్డాడు.



నీతి : మీకు ప్రియమైన వారిలో ఎవరో ఒకరికి
ప్యారిస్ మిఠాయిలంటే ప్రాణం

Parry's

ప్యారిస్ మిఠాయిలు ఎంతో రుచిగా ఉంటాయి. పరిశుద్ధమైనవి. పుష్టికరం కూడ. అవి విడిగాగాని రు 1.75 నుంచి రు 5/. వరకు అందమైన మూసి డబ్బాలలోగాని లభిస్తాయి.

తయారి : ప్యారిస్ కన్‌ఫెక్షనరి లిమిటెడ్, మద్రాసు

ఒకడు: (ఫోన్‌లో) 'ప్రేయసీ - నన్ను గూర్చిన నీ అభిప్రాయం తెలియపరుస్తే'...

ఆమె: 'ఎబ్బే అది ఫోన్ ద్వారా సాధ్యపడదండీ—దగ్గర ఉన్నప్పుడు గట్టిగా తెలియచెబుతాను.'

హుంకరించగా...వాని వాలము లైన తెదర లేదు. తనకు కాలుచేయు లాడ లేదు. తన కూతురూ, మాచలకన్నవాడూ చిరునవ్వుతో ముందుకు అడుగువేసినాడు. తానేడీ-ఏమై నాడు-ఆచిన్నదాని పందిట బాలపాపడు-తానేనా-చిన్నా, ఆకోరచూపు చూడు, అమూలి బిగింపుచూడు, ముమ్మూర్తులా, మా, మామగారే-అని, మాచల కన్నవాడు, పలుకుల కిసురించినది, తన్నే నా-


ఓరి గటువాయి-మా అన్న, నీ అద్దాల పాపడు కాగనే అంత లోకువాయెనటరా-కన్నె నిచ్చినవాడురా, గారవించవలసిన వాడురాఅని, మాచల, వానిని చనవుగా ఆదరించి, అక్కున జేర్చుకొన్నది తన్నే నా-కీ అత్తా, నీఅన్నకు నీవన్న ఎంతఅపేక్షో మాకు తెలియదా, నీవు అందుకోగానే, పిడికిళ్ళు బిగించివాడు చూడు, కాళ్లూ చేతులూ నీతో యుద్ధమాడుతున్నాడు చూడు-అని తనకూతురివా పలికింది. ఒసే నాపసానీ మా అన్నకు నేనన్న ప్రాణమే. చిన్నవాడు నన్నెత్తి ముద్దుచేసినాడు: తన అంతివానిని నేను బాలపాపనుచేసి ముద్దులాడుటా అని అయ్యకు కోపము వచ్చినదే-అని హత్తుకొన్నది-తన్నే నా-అన్నా! ఆడుపడుచు ఎల్లకాలమూ తమ కనులముందరనే ఉండవలెనని కన్నయింటివారు కోరుట సహజమే. తల్లి మొగమెఱుగనిదానిని: దాదులకు అప్పగించక తండ్రి పోషణ చేసినాడు. నీవు క్రిందదించక లాలనచేసినావు. నీవన్న ప్రాణముకాదా; నాకు, కాని అనువైన ఆశ్రయము కరవు చేసిన లతలు కరిల్లునా-అమాయకుడా, చెల్లెలిని విడిచి వుండలేక బావమీద హుంకరించినావా? అన్నా, నీకా వీరుడిమీద పగ-విలువిద్దెలో నిన్ను మించెనని కాదు-మరే అంగుకూ కాదు.

నన్నా వీరుడు చూడగనే నా కన్ను అతని పరమైనది. అదినీ కంటపడి, నా చెల్లెలు నాకు దూరమా నేమేఅని, మనసు రగిలినది. మకులాన ఎవరికీ ఏ నాడూ పుట్టని బుద్ధి నీకు పుట్టినది-కాని, మన యిలవేల్పు కొమరయ్య కరుణించినాడు. నా కోరిన కోరిక సఫలము చేసినాడు. అన్నా నిన్నొక్క క్షణమైన ఇక విడిచి ఉండనన్నా అని పలుకుతున్నది మాచల.

-కరడు కట్టుకొనిపోయిన మనుమంచిరాజు దద్దరిలి మెలకువలోకి వచ్చినాడు. అప్పటికి కారెడు ప్రొద్దుఎక్కలేదు. పచ్చని చిగుళ్ల మీది చిత్తడి ఆరలేదు. అమ్మ మాచలా అని బొబ్బరించినాడు. తానున్న తోటనుంచి ఉరికినాడు.

మాచలా, అనిరుడూ, పదిజారలు సాగినారు. పళ్లబిగినిపట్టి నిలిపిన దుఃఖము ఆగలేదు. అన్నా అని ఎలుగెత్తింది మాచల-రావాకువలె కంపించిపోయింది.

అమ్మా! అని బదులుపలికినాడు మనుమంచి,- మాచలను తనఅక్కున జేర్చుకుని మాతల్లీ మా అల్లుడు ఏ చెట్టు నీడనో ఊయల లూగరాదు.కోట కువచ్చి-ఊయలకట్టవమ్మా!-నేను కోనవీలు మెయనగాడినికావమ్మా దర్పాన పలుకుతుండలేనమ్మా-నేను మా మేన ల్లునికి, తెంకను, పిలిచి పిల్లనిచ్చెనని చేతులు కట్టుకొన్నవాని మీద-అలుక ఎందుకమ్మా-బావా-నేనుపనికిమాలినవాడినే కాని, నా బిడ్డ, శివలెంకకోదు మనుమరాలేను!- నినుబోలిన వీరునికి పరువైన కోడలేను-అని పలుకగా-మాచల సాగరమంత సంతోషంతో-కొమరయ్యా!-అని కనుల ముత్యాలు జాలువారగా-తన సరసనున్న వాని చెయ్యందుకొని, అన్నకు సరిజోడుగా మ్రొక్కినది. ★

అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుపపెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశీయులు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

ఆంధ్ర సేఫ్ కంపెని,

| షోరూము: | వర్క్‌షాపు: |
|---|---|
| సరస్వతీటాకీస్ రోడ్, | మునిసిపల్ ఆఫీసురోడ్, |
| విజయవాడ-1. | విజయవాడ-1. |

బ్రాంచి: { ప్రకాశంరోడ్ - విజయవాడ-2.
మెయిన్‌రోడ్, చీరాల.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణములలో సేల్సుఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి.



సుఖజీవిత సేవ



భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి

భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.


డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.



[illegible]

కచ్చితంగా కుదురు
కొనును మరియు
పూర్తిగా సువాసనగలవి




కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.

భారతదేశమునకు ఏజెంట్లు: ప్యారి అండ్ కో., లిమిటెడ్.